సాక్షి
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 7 । ఏప్రిల్ । 2024



నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి: బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో జరిగే నిత్యాన్నదానానికి పెనమలూరు మండలం కానూరుకు చెందిన బోడపాటి లక్ష్మీప్రసూనాంబ శనివారం రూ.1,00,116 విరాళం సమర్పించారు.



కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ ఉద్యోగులు

చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టర్ డి.కె. బాలాజీని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



డీజే టిల్లు సందడి

విజయవాడలో టిల్లు స్క్వేర్ చిత్ర యూనిట్ శనివారం సందడి చేసింది. తమ సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది.

-IIలో▸

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (ఆది)	సహరి (సోమ)
విజయవాడ	6.26	4.38
జగ్గయ్యపేట	6.26	4.43
మచిలీపట్నం	6.24	4.37
గుడివాడ	6.26	4.38

మరో మణిహారం.. చిరు ఆటంకం

- విజయవాడ వెస్ట్ బైపాస్ పనులు 95 శాతం పూర్తి
- కేవలం 900 మీటర్ల మేర పనులు పెండింగ్
- విద్యుత్ టవర్ల మార్పిడిపై కోర్టు కేసులతో ఆటంకం
- ఓ పార్టీ ప్రోద్బలంతోనే రైతులు అడ్డుకుంటున్నారని ఆరోపణలు



నిర్మాణం పూర్తయిన విజయవాడ వెస్ట్ బైపాస్

సాక్షి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ నగరానికి మరో మణిహారం సిద్ధమైంది. ఎన్నో ఏళ్లుగా నగర వాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలను దూరం చేసే ప్రాజెక్ట్ అది. 95 శాతం నిర్మాణం పూర్తయినా, ఓ రాజకీయ పార్టీ స్వార్థంతో ప్రారంభోత్సవం కాకుండా ఆగిపోయింది. ఆ ప్రాజెక్టే విజయవాడ వెస్ట్ బైపాస్. ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలను తొలగించాలని కాంట్రాక్ట్ సంస్థతో పనులను శరవేగంగా చేయించింది. 95 శాతానికి పైగా పనులను నిర్దేశిత సమయంలో పూర్తిచేసింది. రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ టవర్ల మార్పిడి అంశంపై కొంత మంది రైతులు కోర్టును ఆశ్రయించడంతో ప్రారంభోత్సవం చేసుకునే అవకాశం లేకుండా పోయింది.

ఇదీ ప్రాజెక్టు స్వరూపం..

ప్యాకేజీ–3 కింద చిన అవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు 30 కిలోమీటర్ల మేర రూ.1,148 కోట్ల అంచనాలతో వెస్ట్ బైపాస్ నిర్మాణం చేపట్టారు. మెగా సంస్థ ఫిబ్రవరి 2021లో పనులు ప్రారంభించింది. ఈ రహదారి కోసం 14 గ్రామాల్లో భూసేకరణ చేశారు. కృష్ణా జిల్లాలో వెదురుపావులూరు, రామచంద్రాపురం, కొండపావులూరు, బీబీ గూడెం, గన్నవరం, చిన్న అవుటుపల్లి, ఎన్టీఆర్ జిల్లాలో గొల్లపల్లి, జక్కంపూడి, అంబాపురం, పి.నైనవరం, పాతపాడు, కె.వి.కండ్రిక, నున్న గ్రామాల పరిధిలో మొత్తం 188.92 హెక్టార్ల భూమిని సేకరించారు. భూ సేకరణకు రూ.416.60 కోట్లు ఖర్చు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పనులు శరవేగంగా ముందుకు సాగాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ పనులు పూర్తయితే విజయవాడ నగర వాసులకు ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరిపోతాయి. విశాఖపట్నం – హైదరాబాద్ వయా విజయవాడ, హైదరాబాద్ – విశాఖపట్నం వయా విజయవాడ వెళ్లే ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది.

కుట్రకోణం..

విద్యుత్ లైను టవర్ల మార్పిడికి సంబంధించి రైతులకు పరిహారం ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించింది. అయితే ఈ రహదారిని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తెస్తే విజయవాడ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతో రైతుల ముసుగులో ఓ పార్టీ నాయకులు కోర్టుకు వెళ్లి పనులను అడ్డుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి మంచి పేరు రాకుండా సాంకేతిక కారణాలతో ఆటంకాలు కలిగిస్తున్న ఆ పార్టీ నాయకులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కావాలనే ఆటంకాలు



విజయవాడ వెస్ట్ బైపాస్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. విద్యుత్తు టవర్లు ఉన్న ప్రాంతంలో మాత్రమే కొంత మేర రహదారి నిర్మాణం చేయాల్సింది. రైతుల పేరుతో కొంత మంది కావాలనే కుట్ర చేసి, సాంకేతిక కారణాలను సాకుగా చూపి పనులు అడ్డుకుంటున్నారు. ఈ రహదారి అందుబాటులోకి రాకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

– అవుతు శ్రీనివాసులరెడ్డి, నున్న

సర్వీసు రోడ్డు

ప్యాకేజీ–3కు సంబంధించి హైవేకు పూర్వం ఉన్న రోడ్లకు అనుసంధానం చేసే విధంగా 11.2 కిలోమీటర్ల స్లిప్ రోడ్లు వేశారు. అయితే చుట్టు పక్కల గ్రామాల వరకు మొత్తం సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు హైవే అధికారులు సానుకూలంగా స్పందించి ఈ మేరకు ప్రతిపాదనలు, నేషనల్ హైవే అథారిటీకి పంపారు. రహదారి సేఫ్టీ, ప్రభుత్వ భూమి సంరక్షణ, ప్రహరీ నిర్మిస్తున్నారు.

అడ్డంకిగా మారిన విద్యుత్తు లైన్లు

బైపాస్ రోడ్డుకు మధ్యలో హై ఓల్టేజీ విద్యుత్ లైన్లు వెళ్తున్నాయి. కృష్ణా జిల్లాలో ఒక చోట, ఎన్టీఆర్ జిల్లాలో 12 చోట్ల ఏపీ ట్రాన్స్‌కో, ల్యాంకో, పవర్ గ్రిడ్‌కు సంబంధించిన విద్యుత్ లైన్లను మార్చాల్సి ఉంది. ఇవి గొల్లపూడి, జక్కంపూడి అంబాపురం, నున్న ప్రాంతంలో ఉన్నాయి. వీటికి సంబంధించి పరిహారం నిమిత్తం విజయవాడ సబ్ కలెక్టర్ రైతులతో చర్చించారు. మామూలుగా టవర్ బేస్ ప్రాంతంలో మార్కెట్ విలువకంటే 100 శాతం అదనంగా పరిహారం ఇస్తారు. వైర్లు వెళ్లే ప్రాంతంలో పది శాతం పరిహారం ఇస్తారు. అయితే ప్రభుత్వం పనులకు అడ్డంకి కాకుండా, రైతులకు మేలు కలిగే విధంగా ప్రత్యేక జీఓ ద్వారా పరిహారాన్ని మంజూరు చేసింది. దీని ప్రకారం ప్రభుత్వం టవర్ బేస్ ఏరియాలో మార్కెట్ విలువ కంటే అదనంగా 250 శాతం అంటే 2.5 రెట్లు, వైర్లు వెళ్లే ప్రాంతంలో మార్కెట్ విలువలో పది శాతం, పంట నష్టం జరిగి ఉంటే దానికి పరిహారం సైతం నేషనల్ హైవే అధికారులు జిల్లా కలెక్టర్ వద్ద డిపాజిట్ చేశారు. ఈ మేరకు కృష్ణా జిల్లా కలెక్టర్ పేరుతో రూ.1.1 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ పేరుతో రూ.21.85 కోట్లు డిపాజిట్ చేశారు. అయితే విద్యుత్ లైన్లు వెళ్లే ఆరు ప్రాంతాల్లో రైతులు కోర్టుకు వెళ్లారు. ఆ ప్రాంతాల్లో మొత్తం 1.49 కిలోమీటర్ల పరిధిలో ఈ విద్యుత్ లైన్లు విస్తరించి ఉన్నాయి. వాటి పరిధిలో కేవలం 900 మీటర్ల మేర మాత్రమే రహదారి పనులు నిలిచిపోయాయి. దీంతో కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకొంటున్నారు.



బైపాస్ రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ లైన్లు

వైఎస్సార్ పింఛన్ కానుక 98.91 శాతం పంపిణీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్సార్ పింఛన్ కానుక 98.91 శాతం మందికి అందింది. జిల్లాలో మొత్తం 2,38,157 మంది లబ్ధిదారులు ఉన్నారు. శనివారం సాయంత్రానికి 2,34,701 మందికి పింఛన్లు అందాయి. జిల్లాలో అత్యధికంగా తిరువూరు (అర్బన్)లో 99.16 శాతం, నందిగామ అర్బన్‌లో 99.15 శాతం, మైలవరంలో 99.14 శాతం, చందర్లపాడు మండలంలో 99.12 శాతం, జి.కొండూరు మండలంలో 99.07 శాతం పంపిణీ పూర్తయింది.

అందరికీ అందుబాటులో అధునాతన గుండె వైద్యం



లబ్బీపేట(విజయవాడతూర్పు): అందరికీ అందుబాటులో అధునాతన గుండె వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జర్ డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే తెలిపారు. విజయవాడలో శనివారం జరిగిన ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాక్ సర్జన్స్ ఆవిర్భావ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండె వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గుండె వైద్యంలో అధునాతన విధానాలు అందుబాటులోకి వస్తున్నాయని, వాటితో క్లిష్టతరమైన గుండె ఆపరేషన్లను సైతం విజయవంతంగా చేయగలుగుతున్నామని వివరించారు. తొలుత ఈ సభను విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్డియాక్ సర్జన్స్ డాక్టర్ వరుణ్, డాక్టర్ వివేక్, డాక్టర్ జయకృష్ణణ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

9న టీటీడీ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



విజయవాడ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తొమ్మిది నుంచి 16వ తేదీ వరకు క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు జరగనున్నాయి. బందరు రోడ్డులోని టీటీడీ కల్యాణ మండపంలో ఈ వేడుకలు జరుగుతాయని ఉమ్మడి కృష్ణాజిల్లా సూపరింటెండెంట్ మేడవరం కాంతికుమార్ తెలిపారు. ఆయన టీటీడీ కల్యాణమండపంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. తొమ్మిదో తేదీ సాయంత్రం గబ్బిట ఆంజనేయ శాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ పఠనం, పది నుంచి 16వ తేదీ వరకు రోజూ సాయంత్రం శ్రీమద్రామయణంలోని వివిధ అంశాల ఆధారంగా మండీలక శ్రీ కృష్ణకుమార్, మరదూరి నరసింహాచార్యులు, రొంపిచెర్ల ఉదయ్ కుమార్ ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయని వివరించారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల దేవాలయ సూపరింటెండెంట్ రామచంద్రరావు, కల్యాణ మండపం మేనేజర్ భాస్కరరెడ్డి, హిందూ ధర్మప్రచార పరిషత్ సిబ్బంది బి. వెంకటబాల కోటేశ్వరరావు, నండూరి వెంకట తాండవకృష్ణ, ప్రోగ్రామ్ అసిస్టెంట్ సి.వి.కె. ప్రసాద్, గట్ల నరసింహారావు, తురగా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

భక్తులతో పోటెత్తిన తిరుమలగిరి ఆలయం



జగ్గయ్యపేట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలగిరిలోని వాల్మీకోద్భవ వెంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. తెల్లవారు జాము నుంచే రెండు తెలుగు రాష్ట్రాల నుంచి స్వామి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఆలయం వద్ద పొంగళ్లు వండి మెట్ల పూజ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో స్వామి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. ఆలయ ఈఓ నూతక్కి వెంకట సాంబశివరావు దాతలు, గ్రామస్తుల సహకారంతో భక్తులకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. దర్శనం టిక్కెట్లు, లడ్డూ ప్రసాదాలు, నిత్యాన్నదానానికి విరాళాల ద్వారా రూ.6.85 లక్షల ఆదాయం వచ్చిందని ఈఓ తెలిపారు. రెండు వేల మందికి అన్నప్రసాదం వితరణ చేశామని ఆలయ చైర్మన్ భరద్వాజ్ తెలిపారు. చిల్లకల్లు పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

గంగాభవాని అమ్మవారి జాతర ప్రారంభం



కోడూరు గంగాభవానీ అమ్మవారి ప్రధాన జాతరోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి పుట్టింటివారైన కంచర్లపల్లి వంశీయులు ఉదయం పసుపు, కుంకుమ, చీరలు, పూల దండలు, గాజులను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన ప్రభను దేవాలయం చుట్టూ తిప్పి, సారెను పండితులకు అందించారు. డప్పు వాయిద్యాలకు అనుగుణంగా భక్తులతో కలిసి పోలీసు సిబ్బంది డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. - కోడూరు

ఇఫ్తార్ విందులో మంత్రి జోగి



పెనమలూరు: కానూరులో శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో మంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త జోగి రమేష్ పాల్గొన్నారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్ దేవభక్తుని చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. రంజాన్‌ను ప్రతిఒక్కరూ భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పవిత్రమైన పండుగన్నారు. మాజీ సర్పంచ్ దేవభక్తుని సుబ్బారావు, రహీం, చాంద్‌బాషా, ఖాదర్, చాగంటిపాటి శివరామకృష్ణ, రబ్బాని, వెలగపూడి వరప్రసాద్, అన్వర్, సుభాని, గుల్జార్, అష్రఫ్, కత్తెర బాషా, మస్తాన్, కాకి శ్రీనివాసరావు, పి.సాంబయ్య పాల్గొన్నారు.

గడువులోపు సీ–విజిల్ సమస్యల పరిష్కారం

కలెక్టర్ ఢిల్లీరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ రాణా, జేసీ సంపత్ కుమార్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సీ–విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోపు అత్యంత కచ్చితత్వంతో పరిష్కరిస్తున్నామని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా శనివారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ టి.కె.రాణా, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కేఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులు హాజరయ్యారు.

ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఆ లోగా పూర్తిచేయాల్సిన కార్యకలాపాలపై సీఈఓ ముకేష్ కుమార్ మీనా పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) ఉల్లంఘనలపై సీ–విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, సీజర్స్ గ్రీవెన్స్ పరిష్కార కమిటీ పనితీరు, ఓటర్ల జాబితాకు సంబంధించి వివిధ ఫారాల పరిష్కారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు తదితరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా, వివిధ మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, నివేదిక నిర్వహణ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా పోస్టర్లు, బ్యానర్ల ఏర్పాటు, వాహనాలు ఉపయోగించడం తదితరాలపై ఇప్పటి వరకు సీ–విజిల్ ద్వారా 374 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించినట్లు తెలిపారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్)ను కూడా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు సమన్వయంతో వ్యవహరిస్తున్నట్లు వివరించారు. జిల్లాస్థాయి గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు సీజర్ కేసులను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 41 కేసులను రిలీజ్ చేసినట్లు కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ టి.కె.రాణా జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో జిల్లాలో ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అమలుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. 11 అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీస్ చెక్‌పోస్టులు, రెండు సెబ్ చెక్‌పోస్టులు, ఏడు ఇంటర్ డిస్ట్రిక్ట్ పోలీస్ చెక్‌పోస్టుల వద్ద నిఘా, సీజర్లపై చర్చించి, కార్యకలాపాలు సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహితం.. ఆరోగ్య హితం

- ఆరోగ్యంగా జీవించడం ప్రతి ఒక్కరి హక్కు
- ఆ దిశగా గ్రామీణులకు వైద్యాన్ని చేరువ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- విజయవాడ సహా జిల్లాలో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించిన వైనం
- ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకునేలా పటిష్ట చర్యలు
- నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



స్వచ్ఛమైన పర్యావరణం కోసం నగరంలో ఏర్పాటు చేసిన గ్రీన్‌కారిడార్

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆరోగ్యంగా జీవించడమనేది ప్రతి ఒక్కరి హక్కుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. అందులో భాగంగా ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'నా ఆరోగ్యం – నా హక్కు' అనే నినాదాన్ని ప్రకటించింది. ప్రతి ఒక్కరూ నాణ్యమైన వైద్య సేవలు పొందడంతో పాటు ఆరోగ్య, వైద్య విద్య, సమాచారం, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, పోషకాహారం, పర్యావరణ పరిస్థితులు, స్వేచ్ఛను పొందే హక్కును అందాలనే లక్ష్యంతో ఈ నినాదాన్ని ఇచ్చినట్లు పేర్కొంది. ఆ దిశగా ఇప్పటికే వైఎస్సార్ సీపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి ఒక్కరూ నాణ్యమైన వైద్య సేవలు పొందేలా అనేక వైద్య పథకాలను అమలు చేస్తోంది. స్వచ్ఛమైన నీరు అందిస్తూ, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది.

గ్రామీణుల చెంతకే నాణ్యమైన వైద్యం

ప్రతి ఒక్కరూ నాణ్యమైన వైద్య సేవలు పొందడం అనేది హక్కుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది పిలుపునివ్వగా, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎప్పుడో చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రజలు నాణ్యమైన వైద్య సేవలు పొందేలా ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలుచేస్తోంది. ఆయా విభాగాల్లో నిపుణులైన వైద్యులు గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. అంతే కాదు నాడు–నేడుతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రూపురేఖలు మార్చి, ఆధునిక సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి, వాటి ద్వారా టెలిమెడిసిన్ విధానంలో స్పెషాలిటీ వైద్యుల సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఇప్పటికే నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేసింది. రక్షిత మంచి నీటి పథకాలకు సైతం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తోంది.

స్వచ్ఛమైన గాలి

గాలిలో కాలుష్యం, దుమ్ముశాతం ఎక్కువగా ఉంటే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. స్వచ్ఛమైన గాలి అనేది ప్రతి ఒక్కరి హక్కుగా డబ్ల్యూహెచ్‌ఓ గుర్తించింది. ఆ దిశగా ప్రభుత్వం నాలుగేళ్ల కిందటే చర్యలు తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో విజయవాడ వంటి ప్రాంతాల్లో గాలిలో దుమ్ము శాతం ఎక్కువగా ఉన్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి హెచ్చరికలు వచ్చాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటలూ పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టడంతో పాటు, నగరంలో గ్రీనరీని పెంపొందించారు. పార్కులను అభివృద్ధి చేయడం, రోడ్ల వెంట గ్రీన్ కారిడార్‌లు ఏర్పాటు చేసి గాలిలో దుమ్ముశాతాన్ని తగ్గించగలిగారు. పలు ప్రాంతాల్లో కంటిన్యూయిస్ యాంబియట్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టమ్ (సీఏఏక్యూఎం)లు ఏర్పాటు చేసి నిరంతరం పరిశీలన జరుపుతున్నారు. ఇలా కాలుష్యం కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కాపాడుతున్నారు.

నాణ్యమైన పోషకాహారం

చిన్నప్పటి నుంచే నాణ్యమైన పోషకాహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం అందిస్తోంది. పాఠశాలలకు వెళ్లే పిల్లలకు గోరుముద్దలో ప్రత్యేక మెనూ అమలు చేస్తోంది. గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పోషకాహారం అందిస్తోంది. వ్యాధులతో ఆస్పత్రిలో చేరిన వారికి సైతం పోషక విలువలు కలిగిన ఆహారం అందించేలా ప్రభుత్వం ఏడాది కిందట డైట్ చార్జీలు పెంచింది. నిరుపేదలకు సైతం పోషక విలువలు కలిగిన ఆహారం అందేలా చర్యలు తీసుకుంది. ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించేలా రక్షణ చర్యలు తీసుకుంది. మహిళలపై దాడులను నివారించేందుకు దిశ చట్టాన్ని అందుబాటులోకి తెచ్చింది.

ఆరోగ్య రంగానికి పెద్దపీట



రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. జబ్బు చేసిన ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలను కల్పించింది. కరోనా సమయంలో లక్షలాది మందికి నాణ్యమైన సేవలు అందించింది. గ్రామీణ ప్రాంతాలకు స్పెషలిస్టు వైద్యులను పంపించడం అనేది దేశంలో ఎక్కడా లేదు. రాష్ట్రంలోనే అమలవుతోంది. ఇదొక గొప్ప కార్యక్రమంగా చెప్పవచ్చు.

– డాక్టర్ ఎస్.ఎస్.విఠల్‌రావు, విశ్రాంత అదనపు సంచాలకుడు, వైద్యవిద్యాశాఖ

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on } 10-4-2024 (10.00 am - 1.00 pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
TECHNICIANS 9144 VACANCIES
LAST DATE: 8-4-24
NOTIFICATIONS SOON : NTPC / JE / GROUP-D / PARAMEDICAL
[illegible]
18-4-2024 (1.30 pm - 4.30 pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

క్లుప్తంగా

పింఛన్‌కు వెళ్తూ స్పృహ తప్పి పడిపోయిన వృద్ధురాలు



గౌరవరం(జగ్గయ్యపేట): పింఛన్ కోసం వెళ్తూ ఓ వృద్ధురాలు స్పృహ కోల్పోయి కింద పడిన ఘటన గ్రామంలో శనివారం చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళితే గౌరవరంలోని ఎస్సీ కాలనీకి చెందిన బొజ్జా జ్ఞానమ్మ అనే వృద్ధురాలిని సచివాలయంలో పింఛన్ అందుకోవడానికి మధ్యాహ్నం వేళ కుటుంబసభ్యుల సహకారంతో ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో సచివాలయం వద్దకు వచ్చేసరికి ఆమె స్పృహ తప్పి కిందపడిపోయింది. దీంతో అక్కడ ఉన్నవారు జగ్గయ్యపేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా ఎడమ చెయ్యి విరిగిపోయిందని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు వలంటీర్ ద్వారా తీసుకునే పింఛను సచివాలయం వద్దకు వచ్చి తీసుకోవడం ఏంటంటూ బాధను వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలు మృతి

పెనమలూరు: బాత్రూం కడిగే యాసిడ్ తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందిన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం తాడిగడప శ్రీనివాసానగర్‌కట్ట మూడో లైన్‌కు చెందిన కొప్పనాతి ధనుంజయ కుటుంబం నివసిస్తోంది. ధనుంజయ తల్లి నాగమణి (58) మానసికంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతోంది. ఈ నెల 4వ తేదీ కొబ్బరినీళ్లు అనుకుని బాత్రూం కడిగే యాసిడ్ తాగి తీవ్ర అనారోగ్యానికి గురైంది. కుటుంబ సభ్యులు నాగమణిని ఏమైందని ప్రశ్నించగా యాసిడ్ తాగానని చెప్పింది. ఆమెను వెంటనే పటమటలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి అత్యవసర వైద్యం కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న నాగమణి ఈ నెల 5వ తేదీ సాయంత్రం నాగమణి మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి కుమారుడు ధనుంజయ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణా నదిలో గుర్తు తెలియని పురుష మృతదేహం లభ్యమైంది. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజీవ్‌గాంధీ పార్కు ఎదురుగా కృష్ణా నదిలో వ్యక్తి మృతదేహం తేలియాడుతున్నట్లు శనివారం సాయంత్రం పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని నీటి నుంచి బయటకు తీసి పురుషుడిగా గుర్తించారు. మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ఊరు, పేరుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదు. అతని వయసు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు ఉండొచ్చని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

- దమ్మపేట వద్ద ప్రమాద ఘటన
- దేహాల పైనుంచి లారీ వెళ్లడంతో ఛిద్రమైన శరీరాలు
- మృతులు ఎన్టీఆర్ జిల్లా చీమలపాడు వాసులు
- కోళ్లఫాంలో పని నిమిత్తం వస్తుండగా ప్రమాదం



క్షతగాత్రుడు చీపు బాలకృష్ణ



మృతులు భార్య, కుమార్తెలు

దమ్మపేట: లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన చీపు బాలకృష్ణ తన భార్య లక్ష్మి(23), కుమార్తెలు చరణశ్రీ(8), షణ్మితశ్రీ(6)తో కలసి బైక్‌పై తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా వీఎం బంజర నుంచి అశ్వారావుపేట వైపునకు కోళ్లఫారంలో పనికి కుదిరే నిమిత్తం వెళ్తున్నాడు. ఈక్రమంలో మందలపల్లిలోని ప్రభు నర్సరీ సమీపాన లారీని ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఎదురుగా మరో వాహనం అడ్డొచ్చింది. ఆ వాహనం సైడ్ మిర్రర్ బైక్‌కు తగలడంతో అదుపు తప్పింది. బాలకృష్ణ ఓ వైపు పడిపోగా మిగిలిన ముగ్గురు కుటుంబ సభ్యులు మరోవైపు పడిపోయారు. ముగ్గురు కుటుంబ సభ్యుల మీదుగా వెనుక నుంచి వస్తోన్న లారీ దూసుకెళ్లడంతో ఘటనాస్థలిలోనే మృతి చెందారు. లారీ శరీరాల పైనుంచి వెళ్లడంతో ముగ్గురి దేహాలు ఛిద్రం కాగా.. శరీర భాగాలు తెగిపోయి రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఇంకో వైపు పడిపోయిన బాలకృష్ణ కాళ్లకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే బాలకృష్ణను దమ్మపేట ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. అలాగే, ఆయన భార్య, ఇద్దరు పిల్లల మృతదేహాలను అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈసందర్భంగా బాలకృష్ణతో స్థానికులు మాట్లాడి వివరాలు ఆరా తీసే క్రమాన... తాను ప్రేమ వివాహం చేసుకుని, తల్లిదండ్రులకు దూరంగా జీవిస్తున్నామని పేర్కొన్న ఆయన తన భార్యాపిల్లలకు ఏమైందో చెప్పాలని అడగడం స్థానికులకు కలచివేసింది.

సాఫీగా సాగిపోతున్న జీవితంలో..

ప్రేమించి, పెద్దలను ఎదిరించి కులాంతర వివాహం చేసుకుని స్వశక్తితో కుటుంబాన్ని పోషిస్తున్న బాలకృష్ణ జీవితంలో రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. సాఫీగా సాగిపోతున్న ఆయన కుటుంబంలో ఈ ప్రమాదం తీరని శోకాన్ని మిగిల్చింది. ఘటనా స్థలిలోనే భార్య ఇద్దరు పిల్లలు మరణించగా బాలకృష్ణ తీవ్రషాక్‌కు గురయ్యాడు. ప్రమాద సమయంలో పర్సు పోవడంతో ఎలాంటి గుర్తింపు కార్డులు లభించలేదు. షాక్‌లో ఉన్న బాలకృష్ణ అప్పుడప్పుడు లీలగానే తనకు సంబంధించిన విషయాలు చెబుతున్నాడు. అతి కష్టమ్మీద ఆయన చెప్పిన వివరాల ప్రకారం... ఏపీలోని కృష్ణా జిల్లాకు చెందిన బాలకృష్ణది గౌడ సామాజికవర్గం. పదేళ్ల క్రితం దళిత సామాజిక వర్గానికి చెందిన లక్ష్మిని ప్రేమించాడు. వీరి ప్రేమకు పెద్దల అంగీకారం లభించకపోవడంతో ఎదిరించి పెళ్లి చేసుకున్నాడు. అప్పటి నుంచి రెండు వైపులా కుటుంబాలతో సంబంధాలు పెద్దగా లేవు. బాల కృష్ణ, లక్ష్మికి కుమార్తెలు చరణశ్రీ, షణ్మితశ్రీ ఉన్నారు. డ్రైవర్‌గా పని చేస్తూ తన కుటుంబాన్ని బాలకృష్ణ పోషిస్తుండగా, కోళ్లఫాంలో పని కుదరడంతో కుటుంబంతో కలిసి ద్విచక్ర వాహనంపై వీఎం బంజర నుంచి అశ్వారావుపేటవైపు వెళ్తుండగా దమ్మపేట సమీపాన ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి షాక్‌లో ఉన్న బాలకృష్ణను చూసిన స్థానికులకు కంట నీరు ఆగడం లేదు. పదేపదే తన భార్యాబిడ్డలు ఎక్కడున్నారంటూ అక్కడికి వచ్చిన వారందరినీ అడిగాడు. 'నీ పేరు ఏమిటి, ఏ ఊరు, ఎక్కడ పని చేస్తావు' అని అడిగితే 'మా.. ఆవిడనే అడగండి. ఆమె చెబుతుంది. నాకేమీ తెలియదు. నాకేమీ గుర్తురావడం లేదు. ఎక్కడుంది తను? పిల్లలు ఏరీ? మా అన్నాతమ్ముళ్లతో నాకు సంబంధాలు లేవు' అంటూ కన్నీళ్లతోనే చెబుతున్నాడు. దీంతో ఆయన భార్యాపిల్లలను మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి ఆస్పత్రికి తరలించామని అక్కడి సిబ్బంది చెప్పారు. కాగా, బాలకృష్ణ కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్ సాధించి సమాచారం అందించగా.. 'పెళ్లికి ముందే బాలకృష్ణ మా కుటుంబానికి దూరం అయ్యాడు. డ్రైవరు వృత్తి చేసుకుని బతికేవాడు. మాకు తెలియకుండానే కులాంతర వివాహం చేసుకుని మాకు దూరంగా బతుకుతున్నాడు' అంటూ ముక్తసరిగా బదులిచ్చారు. బాలకృష్ణ తండ్రి చనిపోగా తల్లి ఒక్కరే ఉన్నారు. తమ్ముడు కొత్తగూడెంలో ఉంటాడని సమాచారం. మృతురాలు లక్ష్మి స్వగ్రామమైన వీఎం బంజర మండలం లింగగూడెం వెళ్లి వివరాలు సేకరిస్తామని పోలీసులు తెలిపారు.

టిల్లు స్క్వేర్ చిత్ర యూనిట్ సందడి



మాట్లాడుతున్న హీరో సిద్ధార్థ జొన్నలగడ్డ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): టిల్లు స్క్వేర్ చిత్ర యూనిట్ విజయవాడలో సందడి చేసింది. గాంధీనగర్‌లో చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్‌కు శనివారం యూనిట్ సభ్యులు విచ్చేశారు. ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా హీరో సిద్ధార్థ జొన్నలగడ్డ మాట్లాడుతూ డీజే టిల్లు చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన టిల్లు స్క్వేర్ చిత్రం రూ. 100 కోట్ల వసూళ్లకు చేరువ కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. డీజే టిల్లు విజయంతో టిల్లు స్క్వేర్ నిర్మించామన్నారు. కథా బలం ఉంటే భాష, యాసతో సంబంధం లేకుండా ప్రేక్షకులు చిత్రాలను విజయవంతం చేస్తారన్నారు. టిల్లు స్క్వేర్ పూర్తిగా కమర్షియల్ యూత్ ఎంటర్‌టైన్మెంట్ చిత్రం అన్నారు. డీజే టిల్లు స్క్వేర్‌కు కొనసాగింపుగా కథను రెడీ చేస్తున్నామని వెల్లడించారు. చిత్ర దర్శకుడు మల్లిక రామ్ మాట్లాడుతూ ప్రతి చోట కలెక్షన్లు బాగా వస్తున్నాయని, తమను ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంగీత దర్శకుడు రామ్ మిరియాల, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని, జనరల్ మేనేజర్ ఆశిష్ నీలగిరి పాల్గొన్నారు.

12 ఎకరాల సుబాబుల్ తోట దగ్ధం



దగ్ధమైన సుబాబుల్ తోట

నరసింహారావుపాలెం(వీరులపాడు): ఓ రైతు తన పొలంలో చెత్త తగలబెట్టి మంటలు ఆర్పకుండా నిర్లక్ష్యంగా వెళ్లడంతో పక్కనే ఉన్న సుమారు 15 ఎకరాల సుబాబుల్ తోటకు వ్యాపించి పంట దగ్ధమైన ఘటన శనివారం గ్రామంలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన ఎర్రగుంట వెంకటేశ్వరరావుకు నరసింహారావుపాలెం గ్రామంలో చెరుకు తోట ఉంది. దానిలో పంట వ్యర్థాలకు నిప్పుపెట్టి మంటలను ఆర్పకుండా వెళ్లాడు. వీస్తున్న గాలులకు మంటలు పక్కనే ఉన్న సుబాబుల్ తోటకు వ్యాపించాయి. దీన్ని గమనించిన రైతులు అగ్నిమాపక శాఖాధికారులకు సమాచారం అందించడంతో హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ అధికారులు మంటలను అదుపు చేశారు. 12 ఎకరాలకు పైగా పంట అగ్నికి ఆహుతైందని సుబాబుల్ రైతు ఉప్పుశెట్టి శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్‌ఐ మహాలక్ష్మణుడు, పలువురు సిబ్బంది ఉన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి



అమృత వెంకట నాంచారమ్మ (ఫైల్)

ఘంటసాల: ఘంటసాలలో వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఘంటసాల ఎస్టీ కాలనీలోని చర్చి సమీపంలో అమృత సీతయ్య, వెంకట నాంచారమ్మ(29) నివసిస్తున్నారు. శుక్రవారం రాత్రి సీతయ్య భార్య నాంచారమ్మ అనుమానాస్పదంగా మృతి చెందింది. సమాచారం అందుకున్న ఘంటసాల ఎస్‌ఐ కె.ప్రతాప్‌రెడ్డి నాంచారమ్మ మృతదేహాన్ని పరిశీలించారు. శుక్రవారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవ జరిగిందని, తర్వాత నిద్రపోయామని స్థానికులు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులను, పరిసర ప్రాంతాల వారిని విచారణ చేయగా దంపతులు నిత్యం గొడవలు పడుతుంటారని చెప్పారు. నాంచారమ్మ ఎలా మృతి చెందిందో అర్థం కావడం లేదంటూ వాపోయారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి తల్లి పెండ్ర అంకమ్మ ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కె.ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



బంగారు పతకం అందిస్తున్న ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుద్ధి

పెనమలూరు: విద్యార్థులు ఆధునిక విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుద్ధి అన్నారు. కానూరులో శనివారం వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ 47వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ సుబుద్ధి మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యను అభ్యసించాలన్నారు. ప్రధానంగా పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు సాంకేతిక విద్యపై పట్టు సాధిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మంచి ఉద్యోగాలు పొందుతారని చెప్పారు. సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు మాట్లాడుతూ యూజీసీ వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీని సిద్ధార్థ అకాడమీ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్‌టుబీ యూనివర్సిటీగా గుర్తించిందని తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్ మాట్లాడుతూ తమ కాలేజీలో చదివిన విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో రాణించి ఉన్నత హోదాల్లో ఉన్నారని చెప్పారు. నాణ్యమైన బోధనతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా ఉన్నత ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను, ప్రతిభ చాటిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. అకాడమీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలు

ఉంగుటూరు: చెన్నై-కోల్‌కత జాతీయ రహదారిపై చిన్న అవుటపల్లి వద్ద రెండు లారీలు ఢీకొన్న ఘటనలో లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. జార్ఖండ్‌కు చెందిన సకల్‌దేవ్ జగ్గయ్యపేట నుంచి సిమెంట్ లోడుతో తణుకు వెళ్తున్నాడు. గన్నవరం మండలం చిన్న అవుటపల్లి మధుకాన్ క్రాస్ రోడ్డు వద్ద మరొక లారీ యూటర్న్ తీసుకుంటోంది. ప్రమాదవశాత్తు లారీ అదుపుతప్పి యూటర్న్ తీసుకుంటున్న లారీ వెనుక భాగాన్ని ఢీకొంది. ఘటనలో లారీడ్రైవర్ సకల్‌దేవ్ క్యాబిన్‌లో ఇరుక్కున్నాడు. ఆత్కూరు పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో బాధితుడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఎస్‌ఐ పైడిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసిస్టెంట్ జనరల్ మేనేజర్, SME సెంటర్, సూర్యారావుపేట, ప్రకాశం రోడ్డు, విజయవాడ-520002. ఫోన్: 0866-2555404

స్వాధీనత ప్రకటన
(రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

Cash Credit Loan A/c. No: 30633956394; CCECL A/c No: 39321666445
GECL A/c No: 39366297327; FITL A/c No: 40239877629

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ కొమ్మినేని రాజా, యజమాని: మెస్సర్స్ శ్రీ అమృత ఎంటర్‌ప్రైజెస్** ని నోటీసులో ఉదహరించబడిన బకాయి **రూ.8,73,060/- (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బైమూడు వేల అరవై రూపాయలు మాత్రమే) మరియు 13.12.2023 తేదీనుండి భవిష్యవడ్డీ మరియు ఖర్చులు** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **దీ.02-02-2024 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

ఋణగ్రహీత బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత / హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 ప్రకారము **దీ.04.04.2024**న దిగువ పేర్కొన్న ఆస్తిని **లాంఛనముగా స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగాతెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.8,73,060/- మరియు 13.12.2023 తేదీనుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు** మొనవి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత / హామీదారు మరియుసాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి యొక్క వివరణ

ఉయ్యూరు యస్ఆర్ఓ. నందు రిజిష్టర్డ్ కాబడిన రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2263/2008, తేది.16.06.2008 ప్రకారము ఆస్తి. కృష్ణా జిల్లా, ఉయ్యూరు మండలం, గండిగుంట గ్రామము, సమీప డోర్ నెం.6-179, గండిగుంట గ్రామ ఆర్.యస్.నెం.296/4 నందు యః 1.38 సెంః మొత్తం విస్తీర్ణములో 207.77 చ॥గ॥ లేదా 173.70 చ॥మీ॥ విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు – 34 అ॥; **దక్షిణం:** ప్లాట్ నెం.25 లోని స్థలము – 55 అ॥; **పడమర:** ప్లాట్ నెం.21 లోని స్థలము – 34 అ॥; **ఉత్తరం:** ప్లాట్ నెం.23 లోని స్థలము – 55 అ॥.

తేది : 04-04-2024 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
గవర్నర్‌పేట బ్రాంచి, డి.నెం.29-37-158, శ్రీ కృష్ణ నిలయం, ఏలూరు రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.

వాహనం వేలం ప్రకటన (సంక్షిప్త పద్ధతిలో)

ఈ దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత బకాయి మొత్తము చెల్లింపులో విఫలమైనందున, బ్యాంక్ ఎవరికే "ఋణగ్రహీత చే అనుకుల చేయబడిన తనఖా ఒప్పందము" క్రింద సంక్రమించిన అధికారమునకు వినియోగించుకొనుచూ ఈ దిగువ వాహన వివరి స్వాధీనము చేసిన వాహనమును "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" & "అక్కడ ఏమి ఉన్నదో అదే" పద్ధతి పై వేలం వేయబడును.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	తనఖాలో ఉన్న వాహనం వివరములు	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల (రూ.లలో)
1) జీవిఎస్‌ఏస్ ఇన్‌ఫ్రా, 3-6, శివాలయం వీధి, పరిటాల, కంచికచర్ల మండలం, కృష్ణాజిల్లా – 521180. బకాయి మొత్తం : రూ.46,41,307/- + తేది.08.11.2023 నుండి వర్తించని వడ్డీ.	TATA PRIMA 3525.TK EBSVI, 23BOX Model: 2022 Color: N/A Year of Registration: 2022 Vehicle Registration No : AP39UK 0364	రిజర్వు ధర రూ.33,30,000/- ధరావత్తు రూ.3,33,000/- బిడ్ పెంపుదల రూ.10,000/-
2) జీవిఎస్‌ఏస్ ఇన్‌ఫ్రా, 3-6, శివాలయం వీధి, పరిటాల, కంచికచర్ల మండలం, కృష్ణాజిల్లా – 521180. బకాయి మొత్తం : రూ.46,41,307/- + తేది.08.11.2023 నుండి వర్తించని వడ్డీ.	TATA PRIMA 3525.TK EBSVI,23BOX Model: 2022 Color: SKOOL_YELLOW Year of Registration: 2022 Vehicle Registration No : AP39UK 0368	రిజర్వు ధర రూ.33,30,000/- ధరావత్తు రూ.3,33,000/- బిడ్ పెంపుదల రూ.10,000/-

అకౌంట్ పేరు : New Intermediary Account : 75530015181219, IFSC code : BARB0VJVIKR (విదప అక్షరం-జీరో) బ్రాంచ్ పేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా, గవర్నర్‌పేట బ్రాంచ్, విజయవాడ.
ఆన్‌లైన్ పద్ధతి ద్వారా వాహన వేలం https://bob.auctiontiger.net /వెబ్‌సైట్/ ఇ-వేలం యొక్క సమయం : 24-04-2024, బుధవారం, మ॥12.00 గం.ల నుండి సా॥04.00 గం.ల.లోపు,
బిడ్లు సమర్పించుటకు చివరి తేది : 23-04-2024, మంగళవారం, సా॥ 04.00 గంటలలోపు,
ఉద్దేశించిన కొనుగోలుదారులు/ బిడ్డర్లు వాహనాన్ని (శ్రీ ట్రేడర్స్, ఎయిర్‌పోర్ట్ రోడ్డు, నిడమానూరు వైపు, రాజమహేంద్రవరం రూరల్) వద్ద తేది. 18-04-2024న ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.ల.లోపు తనిఖీ చేయవచ్చు.
వాహనం తనిఖీ కొరకు శివ కుమార్, రికవరీ ఏజెన్సీ వారి మొబైల్ నెం.: 99126 77724 సంప్రదించగలరు.
ఆన్‌లైన్ వేలం ప్రక్రియ కోసం దయచేసి చీఫ్ మేనేజర్ గారిని ఫోన్‌లో సంప్రదించండి. మొబైల్ నెం.:99688 34985

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు :
1. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎటువంటి కారణం తెలుపకనే స్వీకరించిన ఆఫర్(లు) లేదా బిడ్(లు) ఏదైనా లేదా అన్నింటిని తిరస్కరించే హక్కు ఉంటుంది.
2. బ్యాంక్ ఆఫ్ బరోడా సంబంధిత ఈ-వేలాన్ని ఎటువంటి కారణం తెలియకుండా అంగీకరించే/తిరస్కరించే/వాయిదావేసే, రద్దు చేసే హక్కు ఉంటుంది.
3. అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు, వాహనం పై ఎటువంటి ఋణభారం లేదు. ఏది ఏమైనప్పటికీ ఆసక్తి గల బిడ్డర్లు తమకు తాముగా వాహనం తనిఖీ చేయడం మరియు సంతృప్తి చెందడం గురించి వారి స్వంతస్వతంత్ర విచారణలు చేసుకోవచ్చు.
(పూర్తి నియమ నిబంధనలకు: https://bob.auctiontiger.net/ ను చూడగలరు)

తేది: 06-04-2024, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

■ అడ్మిషన్స్ FAST TRACK: (ఇంటర్/ డిగ్రీ/డిప్లొమా/బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/ USA/ యూరప్‌లో MS/MBA/MBBS/LLB/PG/ PHD/ ఫార్మసీ/నర్సింగ్ చేసే అవకాశం. 7989080835

COACHING

■ KR's Academy (Estd. 1999), EAMCET, NEET, JEE Mains & POLYCET, Short Term Coaching by 25 yrs. Exp. Faculty. Mogalraj puram, VJA ✆ 98485 58159, 81431 96636

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA ✆ 92900 05677, 74165 35749

PARAMEDICAL

■ PARA MEDICAL, DMLT, D.Anaes, D. Cardio, D. Opthalmic Assistant, MPHA - శానిటరీ ఇన్‌స్పెక్టర్, Male Nurse మొ.పారామెడికల్ 2024-25 Year గాను కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇన్‌స్టిట్యూట్, విజయవాడ. ✆ 98482 42880.

REAL ESTATE

■ E-Flat కేవలం 6 లక్షల నుండి 60 లక్షల వరకు.తదుపరి నెల నుండి అద్దె వచ్చు అవకాశం. వడ్డీ లేకుండా EMI సౌకర్యం కలదు. సంప్రదించండి ✆ 88850 14811

■ అంబాపురం, పి.నైనవరం, జక్కంపూడి, గొల్లపూడి పరిసర ప్రాంతాల్లో ప్లాట్స్, పొలములు కొనబడును. సంప్రదించండి. ✆ 93926 02024

WANTED

■ గన్నవరంకు 20 కి.మీ. లోపు వ్యవసాయంకు అనువైన 250 ఎకరములు ఎర్రనేల భూమి కొనుటకు కావలెను. అమ్మదలచిన వారు సంప్రదించండి. భూమిపుత్ర ఎస్టేట్. ✆ 79868 47428

FLAT FOR SALE

■ విజయవాడ, శ్రీసూర్యారావుపేట, మెయిన్ రోడ్డు ఫేసింగ్ 2 BHK, 2 Baths, లిఫ్ట్, కార్ పార్కింగ్ 30 గ॥ UPS, తూర్పు ముఖం, ఫస్ట్ ఫ్లోర్ G4(గ్రౌండ్ ఫ్లోర్) అమ్మకానికి కలదు. సంప్ర ✆ 77801 96244

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో, 4th ఫ్లోర్ E/F, WF ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK-2 ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ 1431 చ.అ.), Ready to Occupy. price-53 lacks ✆ 98492 42413

■ భారతీనగర్‌లో ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ చొప్పున నూతనముగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో సూపర్ డీలక్స్, ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK Flat అమ్మకమునకు కలదు. తుమ్మల వంశీకృష్ణ - 98490 99701

■ మాచవరం డౌన్ ఏలూరు రోడ్డు నుండి 2వ బిట్ తూర్పు - ఉత్తరం గుమ్మాలతో Proposed 4 BHK (2440 Sft.) మారుతీ నగర్, ప్రకాశరావు వీధిలో 4 BHK (3300 Sft.) ఫ్లాట్స్ సేల్. ఫోన్ : 93953 01959, 93943 24991

■ Luxury 3 BHK Flats for Sale with 2 Cars Parking, in Labbipeta, Opp.: Sidhardha Women's College, KBS Greens. Cont : 93999 99247, 93585 55999

■ విజయవాడ, సింగ్‌నగర్, నందమూరి నగర్‌లోని తోటవారి వీధి 11వ లైన్ నందు 2100 Sft. గల ఫుల్లీ ఫర్నిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్ : 98498 61576

■ విజయవాడ, లోటస్ ప్రక్కన, అయోధ్యానగర్, MSN Building, 3rd ఫ్లోర్‌లో 1160 Sft. తో 2BHK Flat లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మకానికి సిద్ధంగా ఉన్నది. ఫోన్: 92472 56752, 92482 066 18

■ Luxury Apartment Flats (Just 3 Nos) for Sale. Site: 1477 yards, Total Flats: 10 only, Each Flat 4250' sq.ft (in cloud 4 Car Parkings), 20'x15' 4 Nos Bed Rooms, 16'x10' and 10'x8' Bath Rooms, 20'x15' Kitchen, 20'x15' Dinning Hall, 20'x15' Drawing Hall, 63'x17' Liveing Hall, 20'x10' Home Theater, 1/10 Terrace Garden. Prime Locality, Beside SIT Office, Prathur Road, Tadeppali. Cont: 92464 95788/ 99

PLOT FOR SALE

■ కానూరు, వెవిడి హైస్కూల్ ప్రక్కన, తారు రోడ్డుకి 200 మీ ॥ దూరంలో 25.5X53 కొలతలతో 150 చ.గ. తూర్పు, పడమర 18 అడుగుల సిమెంట్ రోడ్లులో అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 85558 71990

■ పోరంకి, NTR గార్డెన్స్ దగ్గర RS No. 237/4 నందు 60 సెంట్లు భూమి అమ్మకం. సెంటు రూ. 5,00,000/-లకే అమ్మకమునకు కలదు. ✆ 81429 75999

■ VJA, జక్కంపూడి ఫ్లై ఓవర్ ప్రక్కనే, రోడ్డు ఫేసింగ్‌తో 600 చ.గ. ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. లేదా ఐరన్ స్క్రాప్‌లాంటి కంపెనీలకు అద్దెకు/లీజుకు ✆ 75698 10529, 90301 25392

■ VJA- గూడవల్లి నేషనల్ హైవేకి అతి దగ్గరగా (100మీ॥ దూరంలో) 80Ft రోడ్ ఫేస్‌తో 256 చ॥గ॥ (3ప్లాట్లు) మెరక తోలి వెంటనే ఇంటి నిర్మాణానికి అనువైన ఉదా ప్లాట్స్ విడివిడిగా గాని, ఏకమొత్తంగా గాని అమ్మకం. సంప్ర: 9490020086

TO-LET

■ గూడూరులో 2 BHK ఇల్లు, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సెంటర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రక్కన, కార్ పార్కింగ్‌తో న్యూ బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 93916 41788

RENT FOR GODOWNS

■ NTR జిల్లా కంచికచర్ల గ్రామములో (విజయవాడ to హైదరాబాద్) NH-65 నేషనల్ హైవే ప్రక్కన 40,000 చ.అ.ల గోదాములు మరియు 10,000 చ.అ.ల ఖాళీ స్థలం అద్దెకు ఇవ్వబడును. కావలసినవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి.9989168702, 7416860336

SERVICES

BUSINESS OFFER

■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌పేపర్ ప్లేట్ & LED మిషన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడిసరుకు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ✆ 93105 15624, 88004 96710

ASTROLOGY

■ అదృష్ట మంత్రం దురదృష్ట మంత్రం దైవ శక్తిని మనిషి శరీరం మీద ప్రాణ ప్రతిష్ట చేసే అదృష్ట మంత్రం. నవగ్రహాల మాత్రమే దేవుళ్ళు అని చెప్పే జ్యోతిష్యం వాస్తు. బర్త్ టైం మస్ట్.10-11AM ✆ 86880 66126

OLD AGE HOME

■ అమ్మా ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ నర్సింగ్ సర్వీసెస్ : రిటైర్మెంట్ హోమ్, ప్రశాంతమైన ఇంటి వాతావరణంలో డాక్టర్, నర్సులు, కేర్‌టేకర్స్‌తో సేవలు పేషెంట్లకు ప్రత్యేక వసతులు. VJA ✆ 73068 99899, 93978 30919

MACHINERY FOR SALE

■ RAYMOND 5 Roller & 3 Roller Mill Good Condition for sale, Sri Devi Minerals 9790798855/ 8667519845

WANTED

■ B.ఫార్మసీ /M. ఫార్మసీ /D. ఫార్మసీ చదివిన యువతీ/యువకులు ఫ్రెషర్/అనుభవం గల వారు కావలెను. ✆ 99855 49555. బయోడేటా email: dermocare1@gmail.comకు పంపండి.

■ Experienced Teachers for English in High School & Graduate Teachers for Primary Classes. Contact Immediately. ✆ 9701553433.

■ విజయవాడ, కానూరులో గల విద్యాసంస్థలో పనిచేయుటకు వైస్‌ప్రిన్సిపల్స్-5, లేడీ టెలీకాలర్స్ - 30 కావలెను. హాస్టల్ వసతి, జీతం: 10-15వేలు + ఇన్సెంటివ్స్. ✆ 9030824347, 8106864347

■ మా సెక్యూరిటీ సంస్థ నందు సెక్యూరిటీ గార్డ్స్ సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, ఆయాలు, హౌస్ కీపర్స్, వార్డ్ బాయ్స్, పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. ✆ 89194 17824, 81788 18122

■ ప్రముఖ జిరాక్స్ షాపుకు జిరాక్స్ ఆపరేటర్లు, అగ్రిమెంట్లు చేయుటకు తెలుగు, ఇంగ్లీషులో అనుభవం గల DTP ఆపరేటర్లు (Male/Female) కావలెను. ✆ 98480 75173, 9966 331 349.

■ వరల్డ్ లీడింగ్ బ్యాంక్ అనుబంధ సంస్థలో వర్క్ ఫ్రమ్ హోమ్ పనిచేయుటకు హౌస్‌వైఫ్స్, రిటైర్డ్ పీపుల్ కావలెను. అ : ఇంటర్+, జీతం : 25K+, వ : 35 to 75 ✆ 90322 14173

■ పోరంకి పరిసర ప్రాంతంలో సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్ వెంటనే కావలెను 8 అవర్స్ డ్యూటీ 10th కావలెను. ✆ 99485 50868

■ విజయవాడ పూర్ణానందంపేటలో పగలు మరియు రాత్రి వాచ్‌మెన్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 70135 11502

■ జీతం 11 వేలు నుండి, గవర్నరుపేట, రామమందిరం వీధిలోగల ఆటో స్పేర్స్ షాపు నందు పనిచేయుటకు పురుషులు (హెల్పింగ్ బాయ్స్) కావలెను. Q : 10th min., వ : 18-30లోపు, టైమ్ : ఉ. 9-30 రా. 9 గం.వరకు, ఆదివారం శెలవు. ✆ 94403 42389, 80081 23141

■ పార్ట్‌టైమ్ బిజినెస్ అవకాశం. ఉద్యోగులు, గృహిణులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ద్వాక్రా వారు, అంగన్‌వాడి టీచర్స్, చిట్‌ఫండ్ పోస్టల్ ఏజంట్స్ మేము అందిస్తున్నాము. ✆ 96183 66239

■ కావలెను. రెండు తెలుగు రాష్ట్రాలలో పేరొందిన ప్రముఖ పబ్లికేషన్ నందు పనిచేయుటకు కావలెను. 1. వీడియో ఎడిటర్, 2. DTP ఆపరేటర్, 3. Telecallers ✆ 96409 99794

■ వర్క్‌ఫ్రమ్ హోమ్ డిజిటల్ వర్క్ వయస్సు : 18 to 55 మధ్య. Qul : 10th/ఇంటర్/డిగ్రీ, ఆపైన. Part / Full అవకాశం. ✆ 95155 54748

■ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ : స్టోన్ క్రషర్ స్పేర్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 63008 01196, 63004 59009

■ VKR College, Gannavaram (kesarapalli, opp. Airport) we required the Unaided Teaching staff for the following subjects Telugu - 2 posts, English - 1 post, Economics - 1 post, Chemistry - 1 post, Zoology - 2 posts, Commerce - 1 post. Your can attend directly by Contact Principal, ✆ 94405 29437, 93916 25755. Qualification : PG.

■ విజయవాడ, మొగల్‌రాజపురంలో గల ప్రముఖ స్వీట్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్, గర్ల్స్ కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం జాబ్స్ కలవు. ✆ 90528 82299.

■ హాస్పటల్ ఆయాలు, స్టాఫ్ కావలెను. నివాస వసతి కలదు. బాలాజీ E.N.T. హాస్పటల్. డా.వై.జగన్మోహనరావు. 29-10-15, నరసింహారావు నాయుడు వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2. ✆ 83318 52719, 92999 01396, ఇంటర్వ్యూ టైమ్: 10am-1pm.

■ Wanted Superwisers. Age : 40 Yrs and English Teachers Age : 45 Yrs. Work Location : India & Abroad. Contact ✆ 91210 57233

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ మొబైల్ షాపులో సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన లేడీ స్టాఫ్ కావలెను. 10,000/- నుండి అనుభవంను బట్టి జీతం, గవర్నరుపేట, విజయవాడ ✆ 95053 63636

■ మునలివారికి, మంచానపున్నవారికి సర్వీస్ చేయుటకు అనుభవం, నమ్మకం గల (M/F) కేర్‌టేకర్స్, ఇంటిదగ్గర వుండేలా విజయవాడకి కావలెను. భోజనం+జీతం ✆ 91608 35559, 82478 73428

■ స్త్రీ/పు టెలీకాలర్స్, DTP, కంప్యూటర్ ఆపరేటర్స్, Youtube Makers, Marketing Executives, Agent, PRO's & Franchise. Good Income ✆ 94401 57931, 94904 16355 (W)

■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు ICU Experienced నర్సులు (GNM, B.Sc నర్సింగ్), సీనియర్ కాంపౌండర్స్, OT టెక్నీషియన్స్ కావలెను. వ + భో + జీతం. ✆ 98850 25559, 98853 99999

■ గొల్లపూడి బైపాస్ రోడ్డులో గల GSR వనదుర్గా ఫిల్లింగ్ స్టేషన్ (గద్దం సుబ్బారావు గారి బంకు) నందు 10th (Pass/Fail) పంపు బాయ్స్ కావలెను. సంప్ర॥ ✆ 92464 18857

■ భారత్ కంపెనీ విజయవాడ నందు పర్మినెంట్ జాబ్ చేయుటకు 24 సం॥ లోపు స్త్రీ/పు కావలెను. Quy: 10th to డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం + రూం ఫ్రీ. ఇంటర్వ్యూ: ఈరోజు. రేపు. సంప్ర: 81870 08973

■ విజయవాడ, నిడమానూరులో ఫీడ్ ఫ్యాక్టరీ నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు ఇద్దరు కావలెను. ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి ✆ 79816 80981

■ Tally, E way Bills, E Bills, GST తెలిసిన Accountants కావలెను. Salary Upto Rs. 16000/- Contact: ✆ 93988 28911

■ హాస్పిటల్ స్టాఫ్ కావలెను. VJA, ఏలూరు రోడ్, కొత్తవంతెన బస్‌స్టాప్ వెనుక హాస్పిటల్ లో Receptionist, Pharmacist, Nursing,ఆయాలు కావలెను. ✆ 91829 39446, 92484 46690

■ Computer Hardware Engineers for Systems and Laptops (Networking knowledge is preferrable), attractive Salary + TA +DA, Call ✆ 90320 41574

■ VJA, నిడమానూరులో పౌల్ట్రీ ఫీడ్ మానుఫ్యాక్చరింగ్ పరిశ్రమ నందు పనిచేయుటకు ITI/డిప్లొమా/మెకానికల్ చదివిన రెండు, మూడు సం॥ల అనుభవం ఉన్నవారు కావలెను. బయోడేటా WhatsApp చేయగలరు. ✆ 79816 80981

■ విజయవాడ, సీతారామపురం & సూరాయపాలెం లోని మా ఆఫీస్ ల నందు కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు కావలెను. CA, ఇంటర్ (discontinue) చదివిన వారికి ప్రాధాన్యత. ✆ 94408 26664

■ ప్రసాదంపాడులో ప్రముఖ ఫర్నిచర్ షాపు నందు పనిచేయుటకు అనుభవంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Age:25-45 yrs Contact ✆ 86881 42477, 99499 67777

■ Reputed MNC Require On Role (Graduateion & Sales Exp., Mandatory) Sal. 25K to 50K. Off Role Women & Retired persons preferable. ✆ 7997 101 111

■ అన్‌లోడర్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ Age: 25-45 years only men's ఆధార్‌కార్డ్ బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచిజీతం+ ESIC+ PF కలవు. ✆ 91000 28528

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 95736 33520, 89197 39694

■ Viswasanthi English Medium High School Bhattiprolu, Bapatla (Dt). Wanted Teachers (Tri/ Exp) for Higher Classes English, Maths, Physical Science, Salary: 15-20,000/-, IIT Faculty Maths, Physics Chemistry, Salary: 25-30,000/- Fluency in English Must. Quarters will be Provided for Non Locals Confirm your Visit on ✆ 9490847464, 9505653322, mail your resume to vsemschool@gmail.com

■ బ్యాంకు అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయిస్, గృహిణులు, టీచర్స్, రియల్‌ఎస్టేట్ వారు కావలెను. వ:35-70, Q:10th, జీ: 12-15 వేలు. 6304181391

■ ప్రియమైన మార్కెటింగ్ మిత్రులారా! గుంటూరులో నూతనంగా ప్రారంభించిన శ్రీస్వర్ణధామ్ ప్రాపర్టీస్&ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎర్రబండం పామ్ లాండ్స్ (పాటిబి దగ్గర కూబిపూడిలో) మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి గలవారు సంప్రదించండి. మంచి కమీషన్, అనేకరకాల ఇన్సెంటివ్స్ కలవు. 8367587799

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్స్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సాప్ చేయగలరు. 90596 63584, 95026 15217

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు /నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ఫోన్ 8019117633 / 6302532832

■ కృష్ణలిస్సే కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీరూమ్ +భోజనం. Hyd. Ph: 7995365999

■ మా హోమ్‌లోనే ఉండి పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ), వంటమనుషులు (ఆడ/మగ) కావలెను. వ : 20-50, వసతి కలదు. Tanmayee ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, ఇన్నర్ రింగ్ రోడ్, పైపుల రోడ్, విజయవాడ

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073

■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను. విజయవాడ ఆటోనగర్ దగ్గర 12గం॥ల డ్యూటీ 45సం॥లోపు వయస్సు ఉండాలి. మగవారు మాత్రమే. సంప్రదించండి. 72880 04468, 72880 04477.

■ అమ్మ హోమ్‌కేర్ సర్వీసెస్: శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు, పేషెంట్లకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను .సంప్ర: 99894 50559, 63009 80066



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.